# అల్లరి
ALLARI



## తేడాలు కనిపెట్టండి





కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.

## టంగ్ ట్విస్టర్స్



A proper
copper
coffee pot.

## అమర్చండి




బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.

# తెలివితక్వ

పత్తిపాక మోహన్

**నశిరుద్దీన్** అప్పుడప్పుడు పక్కోల్ల బండ్లు వోతుంటే.. కల్లాలు కుప్పలేత్తే.. అండ్ల కెల్లి గోదుమలు, బియ్యం బత్తాలు తప్పిత్తుండే! ఒకపారి ఇంటి పక్కాయినె బండిల బత్తాలు పెట్కోని యాడికోవోతే.. అంతట్లకి అండ్లకెంచి బత్త గోదుమలు తప్పిచ్చిండు నశిరుద్దీన్. ఇది సూశిన పక్కాయిన కచేరికి షికాయితు జేశిండు. 'నశిరుద్దీన్ దొంగతనం ఎందుకు జేసినవ్?' అంట అడుగుతె.. 'నాకు దెల్వదు.. అవి నాయనుకున్న.. గంతేగని నేను దొంగతనం జేయలే' అని జెప్పిండు. దానికి పంజు 'గట్లనా... మరి గట్లయితే నీ గోదుమలు, బియ్యం బత్తాలు పక్కోల్ల బండ్ల, ఒకసారి పెట్టకపోయినవ్' అంటన్నడు. దానికి నశిరుద్దీన్ 'మీ కండ్లకు నేను ఎట్ల గనవడుతున్న.. నేను మూర్కున్ని గావొచ్చు గానీ, పక్కోని లెక్క తెలివితక్వోన్ని గాను' అంట నవ్విండు.



## చెప్పుకోండి



- సన్నని స్తంభం.. ఎక్కలేరు, దిగలేరు?
  **- సూది**
- చాచుకొని సావిట్లో పడుకునే ముసలమ్మ.. ముడుచుకొని మూల నిలబడింది?
  **- చాప**
- అడుగులున్నా.. కాళ్లు లేనిది?
  **- గజము బద్ద, మీటర్ స్కేలు**

## పెద్దల మాట



దుఃఖాన్ని అర్థం చేసుకోవాలిగానీ.. దాని దారిన దాన్ని వదిలెయ్యరాదు.

**- జిడ్డు కృష్ణమూర్తి**

## మీకు తెలుసా?



వాసనను పసిగట్టడంలో మనుషుల కన్నా.. కుక్కలే ముందుంటాయి. మనకన్నా.. వాటి ఘ్రాణశక్తి ఎక్కువ. కానీ, రుచిని చూడటంలో మాత్రం మనుషులే ముందు. ఎందుకంటే.. కుక్కల నాలుకపై ఉండే టేస్ట్ బడ్స్ మనిషికన్నా 80 శాతం తక్కువగా ఉంటాయట. అందుకే, వాటికి ఉప్పు, కారం లాంటి రుచులకు పెద్దగా తేడా తెలియదు.

## పద్యం - భావం



**అసువినాశమైన నానంద సుఖకేళి**
**సత్యనిష్ఠపరుని సంతరించు**
**సత్యనిష్ఠజూడ సజ్జన భావంబు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** ఎల్లప్పుడూ సత్యాన్నే ఆచరించేవాడు.. తన ప్రాణాలనైనా పోగొట్టుకోవడానికి ఆనందంగా సిద్ధపడతాడు. కానీ, అసత్యం పలకడానికి మాత్రం అంగీకరించాడు. అలాంటి సత్యవంతుడే సజ్జనుడు. పూజ్యుడు, చిరస్మరణీయుడు. దీనికి హరిశ్చంద్రుడే తార్కాణం.